కథానిక

# మోజు

"నడి వయసులో ఆయన ఆమె బుగ్గ కొరికాడు. చిలిపితనాన్ని తెచ్చుకుని చిన్న సరసం ఆడేడు. దాని ఫలితం ఎలా పరిణమించిందో తెలుసా? "

బి.చాటురీజ

వెంకట్రావయ్య వయసు యాభయ్యోపడిలో పడినా భార్యపైన మోజు ఏమాత్రం తగ్గలేదు.

ఆ విషయంలో మధ్య మధ్య "నన్ను కాస్త కనిపెట్టవే" అంటూ ప్రాధేయపడుతూ వుంటారు వెంకట్రావయ్య భార్యని.

"చాల్లెండి ఎవరైనా చూస్తే నవ్విపోగలరు" అంటూ ఎప్పటికప్పుడు భర్త విన్నపాల్ని త్రోసిపారే స్తుంటుంది కాంతమ్మ.

కొడుకులు ఉద్యోగాల్లో దూరంగా వుండటంచేత వాళ్ళ మధ్య అడ్డూ అదుపూ లేకుండాపోవడం కూడా వెంకట్రావయ్య చేష్టలకు కొంత కారణం.

తింటానికి కొదువలేదు. వుంటానికి బాధలేదు ఆ దంపతులకు. వెంకట్రావయ్య వ్యాపారం వెలగబెట్టటంతో కొడుకులు తమ వద్దకొచ్చి వుండిపొమ్మనలేరు. పోని వాళ్ళైనా వచ్చి వుండి పోతారాంటె వాళ్ళు ఉద్యోగాలు చేసుకునేవాళ్ళు. పిలవగా పిలవగా ఏ పండక్కో పబ్బానికో వచ్చి ఆరోజుండి పోయేవాళ్ళే.

* * * * *

ఉదయం లేవగానే కళ్ళు తెరవడానికి ముందు

"కాంతం! కాంతం"

పిలిచాడు వెంకట్రావయ్య.

"అబ్బబ్బ, పొద్దున్న లేవగానే 'కావు, కావ'ని ఏవిటి కాకిగోల" విసుక్కుంటూనే వచ్చింది కాంతమ్మగారు.

వెంకట్రావయ్య కళ్ళుతెరుస్తూ "కావు, కావు కాదే భార్యామణీ కాంతం, కాంతం అన్నా" అన్నారు ముద్దుగా.

"విన్నాలెండి" సిగ్గుపడుతూ అంది.

"ఇలా రావే" వొడిలోకి పిలిచారు వెంకట్రావయ్యగారు భార్యను.

కాంతమ్మ నోరు నొక్కుకుంటూ "అవ్వ, పాసి మొగంతోనే ప్రారంభించారు" అంటూ దూరంగా జరిగింది.

వెంకట్రావయ్య మూడ్ పాడై "నా బ్రషు, పేస్టు తగలెయ్" అన్నారు కోపంగా.

"అవి బాత్‌రూమ్‌లోనే వుంటాయి వెళ్ళండి" వివరించింది కాంతమ్మ.

"కాఫీయైనా తెచ్చిస్తావా?" వెళ్ళిపోతున్న భార్య నుద్దేశించి అన్నాడు.

"మీరు ముందావని ముగించుకురండి. కాఫీయేం ఖర్మ, టిఫిన్ కూడా పెడతాను" అంటూ వెళ్ళిపోయింది.

భార్యను జూస్తే ఎంత మక్కువ పెరుగుతుందో, ఆమె ఎదురుగా లేకపోతె అంత తక్కువగా వెలితిగా వుంటుందాయినికి.

"వొక్కసారిగాకపోతె వొక్కసారైనా నిద్రలేవగానే వచ్చి బెడ్ కాఫీ అందిస్తుందేమోననుకుంటా. అబ్బే, ఆ ఆలోచనలోకే పోందే".

* * * * *

వెంకట్రావయ్య బాత్‌రూమ్‌లోనుండి బైటకొచ్చే సరికి కాఫీ, టిఫిన్‌తో తయారయ్యాడు నౌకరు.

"యేరా నువ్వు తగలడ్డావే? మీ అమ్మగారేది?"

"లోపలున్నారండయ్యా, ఇవి తీసుకెళ్ళి మీకిమ్మన్నారండయ్యా" బెరుకు బెరుగ్గానే అన్నాడు నౌకరు.

"అక్కర్లేదు, తీసుకుపో" ఆజ్ఞాపిస్తున్నట్టుగా అన్నారాయన.

ఇటీయనతో ఇలాగైతే అటావెతో అలాగే ఏంచేయాలో తోచక అలాగే బుర్రగోక్కుంటూ నిలబడి పోయాడు నౌకరు.

"ఏరా ఇంకా ఇక్కడే నిలబడ్డావ్ నీక్కాదు చెప్పేది" కసిరినట్టుగా అన్నారు వెంకట్రావయ్య.

నౌకరు సందిగ్ధంలో వెంకట్రావయ్య గారి దిగ్భ్రంధంలో పడిపోయాడు.

"ఇంకోసారి ఇలాంటి పనులు జేశావంటె నిన్ను డిస్మిస్ చేసిపారేస్తాను వెధవ" అంటూ గట్టిగానే తిడుతున్నారాయన.

"ఏవిటండి, ఎందుకు వాడ్ని తిడుతున్నారు, ఏంజేశాడు" అంటూ వచ్చింది కాంతమ్మ.

"ఏంజేశాడా?"

ఏదో చేయరాని పెద్దనేరవే చేసినట్టు మొగంపెట్టారు వెంకట్రావయ్య.

"యేరా?"

నువ్వైనా చెప్పమన్నట్టు నౌకర్ని అడిగింది కాంతమ్మ.

"ఇంకా ఇక్కడే నిలబడ్డావే" ఈసారికి దయదలిచి వదిలేస్తున్నట్టు నౌకర్ని అక్కడ్నుంచి పంపించేశారు వెంకట్రావయ్య.

అసలేంజరిగిందో తెలియని కాంతమ్మగారు భర్త ఇన్నంటున్నా నోరు మెదపకుండా బుర్రగోక్కుంటూ అంతవరకూ నిలబడ్డ నౌకరుపై అనుమానం సహజంగానే ఎక్కువయింది.

"యేంజేశాడండి" నిదానంగా అడిగింది కాంతమ్మ.

వెంకట్రావయ్య కాఫీ, టిఫినెంక జూపిస్తూ –

"ఏంజేశాడా? నువ్వు చేయాల్సిన పని వాడు జేశాడు వెధవ" అన్నాడు ఆ సీరియస్‌నెస్ తగ్గకుండా.

నౌకరేం చేయకపోతె ఆయనెందుకంత గట్టిగా మందలిస్తారని నౌకర్నే సస్పెటుజేసిన కాంతమ్మగారు గాలితీసిన బెలూన్‌లా డౌనైపోతూ...

"అయ్యో ఈమాత్రం దానికేనా ఇంతరాద్ధాంతం"

"ఇలా కూర్చో టిఫిన్ తిందాం"

"మీరు కానివ్వండి"

"అదుగో అదేమరి, నా నోట్లో నువ్వుపెట్టు నీ నోట్లో నేపెడతా"

"చాల్లెండి నోట్లోపెడతారంట నోట్లో"

"తప్పేవిటే" నడుంమ్మీద చెయ్యేసి లాక్కున్నాడు. కాంతమ్మ విడిపించుకుంటూ

"రాను రాను మీలో కుర్రచేష్టలెక్కువైపోతున్నాయి"

"కుర్రచేష్టలు కాదే శృంగార చేష్టలు"

* * * * *

భోజనాల దగ్గర కూడా ఇంతే. ఇద్దరమేగాని

భర్తతో కలిసి భోజనానికి కూర్చుంటేచాలు ఏదోవొక కొంటెపని చేయాల్సిందే వెంకట్రావయ్య.

పైపెచ్చు 'ఈ వయసులో కూడా భార్యని ఇంతి దిగా చూసుకునే మగాడెవడో చూపించు ఈ రోజుల్లో' అంటారు వెంకట్రావయ్య భార్యతో.

"మీరదేదో ముద్దనుకుంటున్నారుగాని అది చూసేవాళ్ళకెంత అసహ్యంగా వుంటుందో ఆలో చించండి" అంటుంది కాంతమ్మ.

అందుకే ఈ మధ్య ప్రాతివత్యం వొంకపెట్టి భర్త తిన్న తరువాతగాని తాను తినకూడదని నిర్ణయించుకుంది.

తనింట్లో వున్నంతసేపు భార్య తనచుట్టూవే తిరుగుతూ, తనవసరాలే చూస్తూ వుండాలని వెంకట్రావయ్య కోరిక.

భార్య కొద్దిగా అవతలికెళితె చాలు ఏదోవంకన పిలుస్తారాయన.

"కాంతం, కాంతం, నా కళ్ళజోడు చూశావా" వెతుక్కుంటూనే అడిగారు వెంకట్రావయ్య భార్యని.

ఆవిడ వస్తూవస్తూనే, "ఎక్కడ పెట్టుకున్నారో సరిగ్గా చూసుకోండి" అంటూ వెదకటం మొదలు పెట్టింది.

ఇద్దరూ చెరోప్రక్క హడావుడిగా వెతికేస్తున్నారు.

"నిజంగావే కనపట్టంలేదా లేక ఈవంకన..."

ఆమె ఇంకా మాట పూర్తిజేయకుండానే.

"అబ్బె, నిజం" అన్నారు వెంకట్రావయ్యగారు.

"మీ కళ్ళజోడు పెట్టెలో జూశారా?"

"ఇదిగో వట్టిపెట్టేవుంది"

"దాన్నీవూట వాడారా?"

"ఇప్పుడు దాంతో చదివితేను"

"మరి ఇంతలోనే ఏమైపోతుంది. దానికేవన్నా రెక్కలొచ్చాయా?" అంది విడ్డూరంగా బుగ్గన చేయిపెట్టి కాంతమ్మ.

"ఏమో, అదే నాకూ అర్థంగావటంలేదు"

అనుమానంగా భర్తకేసిజూసిన కాంతమ్మ ముక్కు మీద వేలేసుకుంటూ –

"ఉయ్యాల్లో బిడ్డను పెట్టుకుని ఊరంతా వెతికినట్టుంది. మీ కళ్ళజోడు మీ దగ్గరే వుంది గదటండి" అంది కాంతమ్మ.

"ఎక్కడె" అంటూ కంగారు కంగారుగా జేబు, వళ్ళంతా వత్తుకోసాగాడు.

"ఇదిగో ఇక్కడ" అంటూ నెత్తిపై పెట్టుకున్న జోడు చూపించింది.

"ఇక్కడా"

"ఉన్నవి చాలవన్నట్టు ఈ మతిమరుపొకటా మళ్ళీను" విసుక్కుంది కాంతమ్మ.

"నువ్వు పక్కన లేకపోతె కాంతం నన్ను నేనే మరచిపోతుంటాను" ముద్దుగా అన్నాడు వెంకట్రావయ్యగారు.

"ఇంకానయం, ఎవర్నోజూసి నన్ననుకోలేదు"

"చాల్లేగాని ఇలారా చెబుతాను" ఏదో పనున్నట్టే పిలిచారు వెంకట్రావయ్యగారు భార్యని. నిజంగానే ఏదో చెబుతారనుకొని దగ్గరకు వెళ్ళింది కాంతమ్మగారు.

"ఇక్కడెవరూ లేరుగా?" నెమ్మదిగా అన్నాడాయన.

"లేర్లే చెప్పండి" అంటూ చెవులు రిక్కించింది కాంతమ్మగారు.

"వొక్కసారి నా ముద్దు చెల్లించవే" ప్రాధేయపడ్డారు వెంకట్రావయ్యగారు.

"ఇదా మీరు చెప్పేది, చాల్లెండి మీ సరసం" అంటూ భర్త విన్నపాన్ని కొట్టిపారేసింది.

పక్కమీద కెక్కితేచాలు వెంకట్రావయ్య గారికి గుబులొస్తుంది. కాంతమ్మగారు రోజంతా ఏదోపని జేస్తూనే వుంటారేమో అలసటతో నిదరొస్తుంది.

వేళకింత తిని పడుకుందామంటె వెంకట్రావయ్య గారు పడుకోనిస్తేనా కాలూ చెయ్యి, గురగుర మంటుందోయేమో ఆడిస్తూనే వుంటారాయెను.

అందుకే ఈ మధ్య పనంతా ముగించుకొనిగాని కాంతమ్మగారు పడగ్గదికి రావటంలేదు.

అప్పటివరకూ చూసి చూసి అప్పడే కాస్త కునుకు బట్టి అంతలోనే లేచిజూస్తే ఎప్పుడొచ్చి పడుకుదో



కాంతమ్మగారు ఆదమరచి నిదరోతూ వుండేది. ఆ తరువాతెన్నమకున్నా ఏంలాభం.

చుట్టూ వున్న అందమైన కాలెండర్స్, బెడ్‌లైట్ డిమ్ములో కొత్త కొత్త అందాల్ని సంతరించుకుంటు న్నాయి.

ఎల్లోరా శిల్పాల్లోని భంగిమలు రాధాకృష్ణుల రాస లీలల్లోని శృంగిమలు కళ్ళకు గట్టినట్టు కదలాడుతు న్నాయి. వడిరేయి, వుచ్చవువ్వులాంటి పండువెన్నెల, పడకగది, పక్కన భార్య ఆగలేక వెంకట్రావయ్య గారు ఆమె మీదకు వొరిగి తాపంకొద్దీ నిద్రోతున్న ఆమె బుగ్గ కనక్కన కొరికారు. అంతే కాంతమ్మ గారు నిద్రలో వుండల్లా కెవ్వున కేకలేసింది.

"అరవకే..." ఆమెను ఊరడించాలని ప్రయత్నిం చారు వెంకట్రావయ్యగారు.

కాంతమ్మగారు బాధతో బుగ్గ నిమురుకుంటూ –

"మీకేవొచ్చిందండి, ఇలా కొరికారు" ఇంకా ఆదేస్థాయిలో అంది.

"ష్.. వెమ్మదే ఎవరైవా వింటారు" గెడ్డం వుచ్చుకొని బ్రతిమిలాడుతున్నట్టు అన్నాడు.

కాంతమ్మ కోపంతో విదిలించుకుంది.

"నీ బుగ్గ ముద్దొస్తేను..."

వెంకట్రావయ్యగారు ఏదో చెప్పబోతుంటె కాంతమ్మ అడ్డుపడి –

"ముద్దా... ముక్కలా" అంది.

భార్య తనవర్థం జేసుకోటంలేదనే విసుగులో

"లేదు, నాతద్దినం" అన్నాడు.

"అయ్యో, అయ్యో, శుక్రవారం వూట అవేం మాటలండి"

ఆగతబాధలోను సెంటిమెంటు తగిలేసరికి ఘొగల్యం అందుకొని కళ్ళకద్దుకుంది.

* * * * *

వెంకట్రావయ్యగారు నిద్రమానుకొని భార్యకు రాత్రంతా సేవజేస్తూనే వున్నాడు. అయినా తెల్లారేస రికి కాంతమ్మగారి బుగ్గ బూరిలాగ వాసిపోయింది.

అవ్వడద్దంలో జూసుకుని హడలిపోయింది కాంత మ్మగారు.

"ఇవ్వదు వాముఖం నలుగురికీ ఎలా చూపిం చను" నెత్తినోరు బాదుకోసాగింది కాంతమ్మగారు.

"అబ్బా...అరవకే, డాక్టర్ దగ్గరకు వెళదాంపద"

"డాక్టర్‌గారడిగితె ఎలా చెప్పాలండి"

"కుక్క కరిసిందని చెప్ప" వెంకట్రావయ్య గారు వెంటనే సలహా ఇచ్చాడు.

"బొడ్డుచుట్టూ ఇంజక్షన్లు నాకు పొడుస్తారు మీకే" విసుక్కుంది.

"పోని జారిపడ్డానని చెప్ప"

"పడితె తలకో చేతికో తగలాలిగాని బుగ్గకెం దుకు తగులుతుందవరు"

"ఆదీ నిజవె, ఇవ్వడేమిటి చెయ్యటం" వెంకట్రా వయ్య గారు ఆలోచనలో పడ్డారు.

"బుగ్గంతా వుండుమీద కారం జల్లినట్టు మండి పోతుంది త్వరగా డాక్టర్ దగ్గరకు పదండి.

"పద, కానీ అక్కడ వా పరువు కాపాడవే" ప్రాధేయపడ్డారు వెంకట్రావయ్యగారు.

* * * * *

డాక్టరుగారు పరీక్షజేసి, ఇంజక్షన్‌జేసి, "ఇదెలా జరిగింది?" అడిగారు.

భార్యాభర్తలు వొకరిముఖాలొకరు చూసుకోటం తప్పా వొక్కరూ బదులివ్వరు.

"మాకు నిజం చెప్పటం మీకెంతైవా అవసరం" మరో మాటవ్నారు డాక్టర్ గారు.

"అవ్వ, అవ్వ, సిగ్గుచేటు, ఇంకా చెప్పకోటం కూడానా" అంటూ సిగ్గుతో నగం చస్తూ బుగ్గ వలా పెట్టుకొని బాధతో సగం చస్తూ బ్రతికి చావటం కాంతమ్మగారి వంతైంది.

డాక్టర్‌గారు ఇంకా వోపిగ్గా సమాధానం కోసం ఎదురుజూస్తున్నారు.

ఇటుజూస్తే భార్య, అటుజూస్తే డాక్టర్ ఎటూ చెప్పలేక మధ్యన నలిగిపోటం వెంకట్రావయ్యగారి వంతైంది.

"అయితె నిజం చెప్పరన్నమాట, డాక్టర్ దగ్గర నిజం దాయటం పేషంట్‌కే ప్రమాదం" నిజం బైటపెట్టించాలని డాక్టర్ గారి ప్రయత్నం.

కాంతమ్మగారికి భయంవుట్టి, "ఆదికాదు డాక్ట ర్‌గారు అసలేం జరిగిందంటె" అంటూ నిజం చెప్పబోయింది.

"నేమ చెబుతాలేవె, మవ్వలా బైటుకెళ్ళికూర్చో" అనుమతి కోసం డాక్టర్‌గారికేసి జూస్తూ ఆదోలా మొగం పెట్టారు వెంకట్రావయ్యగారు.

"బైటకెళ్ళి కూర్చోమ్మా" అన్నారు డాక్టర్.

ఆయనలా అంటవే తరువాయి కాంతమ్మగారు కొంగు భుజాలనిండా కప్పకుంటూ బ్రతుకుజీవుడాని బైటపడింది.

"మాయావిడికి చిన్నపిల్లలంటె తగనిముద్దు. ముద్దుపెట్టించుకోబోతె కొరికిపెట్టాడు, అది జరి గింది" ముక్తసరిగా ముగించారు వెంకట్రావయ్య గారు.

"మరి ఆ గాట్లు చూస్తుంటె చిన్నపిల్లల వంటి గాట్లులాలేవె"

మరో అనుమానం వ్యక్తం జేశారు డాక్టర్ గారు.

ఏడుపొకటే తక్కువగా వెంకట్రావయ్యగారు ముఖంపెట్టి –

"డాక్టర్‌గారు క్షమించండి, ఇంతకంటె ఏం చెప్ప లేను" అన్నారు.

"ఏ వయసులో చేష్టలు ఆ వయసుకు ముద్దు. వయసులో వాళ్ళు చేసే శృంగార చేష్టలు వయ సుమళ్ళినవాళ్ళు చేస్తే అవి శృంగార చేష్టల నిపించుకోకపోగా అనారోగ్యానికి హేతుదాయకమై వొక్కోసారి ప్రాణాలకే ముప్పగా పరిణమించవచ్చు". మెత్తమెత్తటి మాటలతోనే. అయినా కాస్తగట్టిగా మందలించారు డాక్టర్‌గారు.

డాక్టర్‌గారి ముందు తలొంచుకూర్చోవలసిన పరి స్థితొచ్చేసరికి ఇంతాబతుకూ బతికి ఇంటెనకాలకు చచ్చినట్టయింది వెంకట్రావయ్యగారికి.

డాక్టర్‌గారిచ్చిన ప్రిస్క్రిప్షన్ తీసుకొని బైటకొచ్చేస రికి వెంకట్రావయ్య భుజంమ్మీదుండాల్సిన బిళ్ళకం దువ్వా నెత్తిమీదకొచ్చింది. ●

## ముద్దంటే!

పోలినీషియాలో 'మార్కోస్స్' అన్న జాతికి చెందిన ఆదివాసీ ప్రజలున్నారు. ఈ ప్రజలకు ఈ నాటికీ 'ముద్దు' అన్నది తెలియదు. వీళ్ళ జాతిలో ముద్దంటే పెదాలతో పెదవులు కల పటం కానేకాదు. కేవలం ముక్కుతో మరొకరి ముక్కును తాకించడం లేదా మరింత గట్టిగా ముద్దు పెట్టుకోవాలంటే ఒకరి ముక్కును మరొ కరి ముక్కుతో గట్టిగా రుద్దుకుంటారు. ●


ప్రీమియర్ సూపర్ కెమెరా
కేవలం రూ. 350/ లకే
ప్రతి ఆర్డర్ పై రిస్ట్ వాచి ఉచితం



ఈ కెమెరా ద్వారా బ్లాక్ అండ్ వైట్ మరియు రంగుల ఫోటోలు తీసుకొనవచ్చును. ఫ్లాష్ వసతి కలదు. వివాహము, పార్టీలు, పిక్నిక్‌లు వంటి సందర్భములలో నెలకు రూ. 5000 వరకు సంపాదించుకొనవచ్చును. కెమెరా వెల రూ. 350 నచ్చకపోయినచో ధర వాపస్ చేయబడును. తపాల ఖర్చులు అదనం.

ప్రతి ఆర్డర్ పై రిస్ట్ వాచి ఉచితం

REVATI TRADERS (A) PO: MAIRA BARITH (GAYA)



అద్భుతమైన ఉంగరం ఉచితం

మీరు చింతించు చున్నారా ? ఈరోజే మీరు మీ విచారాన్ని మర్చిపోండి. ఉంగరాన్ని ధరించుటవల్ల మీరు కోరుకున్న స్త్రీ లేదా పురుషులు మీ వశమవగలరు. వ్యాపారము నందు లాభము, కోర్టు వ్యవహారములందు జయము, పరిక్షలందు ఉత్తీర్ణత, ఉన్నతమైన ఉద్యోగము, రోగము నుండి విముక్తి, కోరుకున్న వివాహము మరియు మీ సమస్త కోర్కెలు గ్యారంటీగా నెరవేరగలవు. వెంటనే పేరు, రాశి వ్రాస్తూ ఉంగరాన్ని ఫ్రీగా పొందండి. మరియు మీ జీవితాలను సుఖమయం చేసుకోండి.

LAV KUSH ASHRAM (A) PO : MAIRA BARITH (GAYA)